Toppersnotes®
Unleash the topper in you

# APPSC

## Group - II

Andhra Pradesh Public Service Commission

Volume - 1

**భారత రాజకీయ వ్యవస్థ (Indian Political System)**

SIERRA INNOVATIONS

# സൂചിക


| S.N. | Content | P.N. |
|---|---|---|
| | **భారత రాజ్యాంగం (ఇండియన్ పాలిటీ) Constitution of India (Indian Polity)** | |
| 1. | చారిత్రిక నేపథ్యం (Historical Background) | 1 |
| 2. | భారత రాజ్యాంగ నిర్మాణం (Making of the Indian Constitution) | 9 |
| 3. | రాజ్యాంగ ప్రవేశిక (Preamble of the Constitution) | 14 |
| 4. | రాజ్యాంగ ముఖ్య లక్షణాలు (Salient Features of the constitution) | 18 |
| 5. | యూనియన్ మరియు దాని భూభాగాలు (Union and its Territory) | 25 |
| 6. | పౌరసత్వము (Citizenship) | 28 |
| 7. | ప్రాధమిక హక్కులు (Fundamental Rights) | 32 |
| 8. | రాజ్యాంగ మౌళిక స్వరూపం (Basic Structure of the Constitution) | 52 |
| 9. | ఆదేశిక సూత్రాలు (Directive Principles of State Policy) | 53 |
| 10. | ప్రాధమిక విధులు (Fundamental Duties) | 58 |
| 11. | రాజ్యాంగ సవరణ (Amendment of the Constitution) | 60 |
| 12. | పార్లమెంటరీ వ్యవస్థ (Parliamentary System) | 63 |
| 13. | సమైఖ్య వ్యవస్థ (Federal System) | 67 |
| 14. | కేంద్ర - రాష్ట్ర సంబంధాలు (Centre – State Relations) | 73 |
| 15. | అంతర్ రాష్ట్రీయ మండలి (Inter – State council) | 80 |
| 16. | జోనల్ మండళ్లు (Zonal Councils) | 81 |
| 17. | కేంద్ర - రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఆర్థిక, తదితర అంశాలు (Finance, Property, Contracts and Suits) | 85 |
| 18. | ఋణ సేకరణ (Borrowing) | 89 |
| 19. | అంతర్ రాష్ట్రీయ వర్తక వాణిజ్యాలు (Trade, commerce and intercourse within the Territory of India) | 90 |
| 20. | రాష్ట్రపతి (President) | 97 |
| 21. | అత్యవసర నిబంధనలు (Emergency Provisions) | 106 |
| 22. | ప్రధానమంత్రి (Prime Minister) | 124 |
| 23. | కేంద్ర మంత్రిమండలి (Central Council of Ministers) | 128 |

| | | |
|---|---|---|
| 24. | పార్లమెంటు (Parliament) | 132 |
| 25. | పార్లమెంటు కార్యకలాపాల నిర్వహణ (Conduct of Business) | 141 |
| 26. | పార్లమెంటరీ కమిటీలు (Parliamentary committees) | 164 |
| 27. | సుప్రీంకోర్టు (Supreme Court) | 170 |
| 28. | రాష్ట్ర ప్రభుత్వము (State Government) | 183 |
| 29. | ముఖ్యమంత్రి (Chief Minister) | 190 |
| 30. | రాష్ట్రమంత్రి మండలి (State council of Ministers) | 192 |
| 31. | రాష్ట్ర శాసనసభ (State Legislature) | 195 |
| 32. | హైకోర్టు (High Court) | 213 |
| 33. | దిగువస్థాయి న్యాయస్థానాలు (Subordinate Courts) | 221 |
| 34. | కేంద్రపాలిత ప్రాంతాలు (Union Territories) | 223 |
| 35. | షెడ్యూల్ మరియు ఆదివాసీ ప్రాంతములు (The Scheduled and Tribal Areas) | 229 |
| 36. | కొన్ని రాష్ట్రాల కొరకు ప్రత్యేక నిబంధనలు (Special Provisions For Some States) | 231 |
| 37. | పంచాయతీరాజ్ వ్యవస్థ (Panchayati Raj System) | 234 |
| 38. | మున్సిపాలిటీలు (Municipalities) | 246 |
| 39. | సహకార సంఘాలు (Co-Operative Societies) | 255 |
| 40. | రాజ్యాంగబద్ధ సంస్థలు (Constitutional Bodies) | 260 |
| | ఎన్నికల సంఘం (Election Commission) | 260 |
| | యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ (Union Public Service Commission) | 266 |
| | రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (State Public Service Commission) | 268 |
| | కేంద్ర, రాష్ట్ర ఉద్యోగ సర్వీసులు (Services under the union and the states) | 271 |
| | ట్రిబ్యునల్స్ (Tribunals) | 274 |
| | ఆర్థిక సంఘం (Finance Commission) | 276 |
| | భారత కంప్ట్రోలర్ మరియు ఆడిటర్ జనరల్ (Comptroller and Auditor General Of India) | 278 |
| | భారత అటార్నీ జనరల్ (Attorney General of India) | 279 |
| | రాష్ట్ర అడ్వకేట్ జనరల్ (Advocate General of the State) | 280 |
| | భాషాపరమైన మైనార్టీ వర్గాల కోసం ప్రత్యేకాధికారి (Special Officer for Linguistic Minorities) | 281 |
| | జాతీయ షెడ్యూల్డ్ కులాల కమీషన్ (National commission for SC's) | 281 |
| | జాతీయ షెడ్యూల్డ్ తెగల కమీషన్ (National Commission for ST's) | 284 |
| | జాతీయ వెనుకబడిన తరగతి కమీషన్ (National Commission for Backward Classes) | 286 |

| | | |
|---|---|---|
| 41. | రాజ్యాంగేతర సంస్థలు (Non-Constitutional Bodies) | 288 |
| | ప్రణాళిక సంఘం మరియు నీతి ఆయోగ్(Planning Commission and NITI AYOG) | 288 |
| | జాతీయ అభివృద్ధి మండలి (National Development Council) | 289 |
| | జాతీయ మానవ హక్కుల కమీషన్ (National Human Rights Commission) | 290 |
| | రాష్ట్ర మానవ హక్కుల కమీషన్ (State Human Rights Commission) | 291 |
| | కేంద్ర నిఘా సంఘం (Central Vigilance Commission) | 292 |
| | కేంద్ర దర్యాప్తు సంస్థ (CBI) (Central Bureau of Investigation) | 293 |
| | కేంద్ర సమాచార కమీషన్ (Central Information commission) | 293 |
| | రాష్ట్ర సమాచార కమీషన్ (State Information Commission) | 294 |
| | జాతీయ బాలల హక్కుల పరిరక్షణ కమీషన్ (National commission for protection of child rights) | 295 |
| | కొన్ని వర్గాలకు సంబంధించిన ప్రత్యేక నిబంధనలు (Special Provisions Relating to certain Classes) | 295 |
| | ప్రభావ వర్గాలు (Pressure Groups) | 296 |
| | లోక్‌పాల్ మరియు లోకాయుక్తాలు (Lokpal and lokayuktas) | 296 |
| | ముఖ్యమైన భారత రాజ్యాంగ సవరణ చట్టాలు (Constitutional Amendments) | 299 |
| | చాప్టర్ వైజ్ ప్రాక్టీస్ ప్రశ్నలు -జవాబులు | |

# 1 CHAPTER

# చారిత్రిక నేపథ్యం

## (Historical Background)

భారతదేశ చరిత్రను విశేషంగా ప్రభావితం చేసిన సంఘటనల్లో ఒకటి క్రీ.శ 1600 సంవత్సరంలో తూర్పు ఇండియా కంపెనీ అనే వర్తక సంఘం స్థాపన. తూర్పు దేశాలతో వ్యాపారం నిర్వహించాలనే లక్ష్యంతో లండన్‌లోని కొందరు వర్తకులు మొదటి ఎలిజబిత్ మహారాణి అనుమతిని పొందారు. దానితో కంపెనీకి వ్యాపారం చేయడానికి సర్వ హక్కులు లభించాయి. మొదట వ్యాపారానికే పరిమితమైన కంపెనీకి 1765లో దివానీ (అనగా ఆదాయం - న్యాయ వ్యవహారాలలో హక్కులు)హక్కులు లభించాయి (1764లో బక్సార్ యుద్ధం తదనంతరం) దీనితో భూభాగంపై వీరికి అధికారం మొదలైంది.

1857లో జరిగిన మొదటి స్వాతంత్ర్య సంగ్రామం (సిఫాయి తిరుగుబాటు) తర్వాత భారతదేశ పరిపాలన కంపెనీ నుండి బ్రిటీష్ ప్రభుత్వ ఆధీనంలోకి మారింది. ఈ పాలన భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన నాటి వరకు అనగా ఆగష్టు 15,1947 వరకు కొనసాగింది. స్వాతంత్ర్యం రావడంతో రాజ్యాంగాన్ని ఏర్పరచుకునే అవసరం ఏర్పడింది. ఒక రాజ్యాంగ నిర్మాణసభను 1946 డిసెంబర్‌లో రాజ్యాంగ రచన కోసం ఏర్పాటు చేయడం జరిగింది.

1950, జనవరి 26న రాజ్యాంగం అమలులోనికి వచ్చింది. అయితే, భారత రాజ్యాంగంలోని వ్యవస్థలోని అనేక లక్షణాలకు మూలాలు బ్రిటీష్ పాలన నుండి వచ్చాయి. బ్రిటీష్ పాలనలో జరిగిన ముఖ్యమైన సంఘటనల వలన బ్రిటీష్ ప్రభుత్వం తన పరిపాలనా విధానంలో కొన్ని నిర్ధిష్టమైన పరిపాలన సూత్రాలను చట్టాలను చేసింది. ఇవన్నీ భారత రాజ్యాంగాన్ని, వ్యవస్థని ఎంతో ప్రభావితం చేయడంతోపాటు ప్రస్తుత భారత చట్టాలలో తనదైన ముద్రని వేసుకోవడం జరిగింది.

### కంపెనీ పాలనలో ముఖ్యమైన చట్టాలు (1773–1858)

#### 1. రెగ్యులేటింగ్ చట్టం, 1773

ఎ) కంపెనీ తన పాలనకాలంలో అధికార దుర్వినియోగానికి పాల్పడటం వలన, తూర్పు ఇండియా కంపెనీ వ్యవహారాలను క్రమబద్ధం చేసి, వాటిని నియంత్రించడానికి బ్రిటీష్ ప్రభుత్వం చేపట్టిన మొట్టమొదటి చర్య ఇది. కావున ఈ చట్టానికి రాజ్యాంగ ప్రాముఖ్యతను కల్పించడం జరిగింది.

బి) కంపెనీ రాజకీయ, పరిపాలనా విధులను మొదటిసారిగా గుర్తించింది. భారతదేశంలో కేంద్రీకృత పాలనకు అది పునాదులను వేసింది.

సి) గవర్నర్ ఆఫ్ బెంగాల్ హోదాను గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్‌గా మారుస్తూ మద్రాసు మరియు బొంబాయి గవర్నర్‌లను బెంగాల్ గవర్నర్-జనరల్ క్రిందకు తీసుకురావడం జరిగింది. ఈ చట్టం రాకముందు ఈ మూడు ప్రెసిడెన్సీల గవర్నర్లు ఎవరికి వారు స్వతంత్రంగా వ్యవహరించేవారు.

డి) లార్డ్ వారన్ హేస్టింగ్స్ మొట్టమొదటి గవర్నర్‌గా నియమితులయ్యారు. అతనికి సహాయం చేయడానికి, నలుగురి సభ్యులతో ఒక కార్యనిర్వహక మండలిని ఏర్పాటు చేయడం జరిగింది.

ఈ) 1773 చట్టం ప్రకారం 1774లో ఒక ప్రధాన న్యాయమూర్తి మరియు ముగ్గురు ఇతర న్యాయమూర్తులతో కలకత్తాలో సుప్రీంకోర్టును (విలియం ఫోర్ట్) ఏర్పాటు చేయడం జరిగింది.

ఎఫ్)కంపెనీలో పనిచేసే ఉద్యోగులు ప్రైవేట్‌గా వ్యాపారం చేయడం మరియు స్థానికుల నుండి బహుమానాలను కానీ లంచాలను కానీ తీసుకోవడం నిషేదించబడింది.

జి) కోర్టు ఆఫ్ డైరక్టర్స్ ప్రతి సంవత్సరం కంపెనీ యొక్క ఆర్థిక రిపోర్ట్‌ను "Chancellor of Ex-chequer" కు మరియు భారతదేశంలో రెవెన్యూ సివిల్ మరియు మిలటరీ వ్యవహారాలను నివేదిక ద్వారా బ్రిటిష్ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు తెలియపరచాలి. ఈ నిబంధన ద్వారా కంపెనీ పాలనపై బ్రిటీష్ ప్రభుత్వ నియంత్రణకి బలం చేకూరింది.

**లోపాలు :**

(i) కంపెనీ భారతదేశ వ్యవహారాలను పూర్తిగా వదిలివేయడం

(ii) గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్‌కు కార్యనిర్వహక మండలిలో తగిన ప్రాధాన్యత కల్పించకపోవడం

**2. ఆక్ట్ ఆఫ్ సెటిల్‌మెంట్ – 1781**

1773, రెగ్యులేటింగ్ చట్టంలోని లోపాలను సవరించడం కోసం బ్రిటిష్ పార్లమెంటు తీసుకువచ్చిన సవరణ చట్టం ఇది. ఈ చట్టం ద్వారా మొదటిసారి ''బ్రిటీష్ పాలిత ప్రాంతాలు'' అనే పదాన్ని మొట్టమొదటిసారిగా ఉపయోగించడం జరిగింది.

**3. ఫిట్స్ ఇండియా చట్టం – 1784**

1773 రెగ్యులేటింగ్ చట్టం ఈస్ట్ ఇండియా కంపెనీ వ్యవహారాలను నియంత్రించక పోవడం వలన ఒక మెరుగైన చట్టం Fits Indian Act - 1784 తీసుకురావడం జరిగింది.

**ముఖ్యాంశాలు :** ఈ చట్టం కంపెనీ పాలనలో అప్పటికి అమలులో ఉన్న కోర్ట్ ఆఫ్ డైరక్టర్స్‌కు అదనంగా బోర్డు ఆఫ్ కంట్రోల్‌ను తీసుకువచ్చి ద్వంద్వ ప్రభుత్వానికి నాంది పలికింది.

**బోర్డు ఆఫ్ కంట్రోల్ (BOC):** ఇది కంపెనీ యొక్క రాజకీయ వ్యవహారాలను నిర్వహిస్తుంది. భారతదేశంలో బ్రిటిష్ పరిపాలన ప్రాంతాలలో సివిల్, రెవెన్యూ, మిలటరీ వ్యవహారాలపై బోర్డు ఆఫ్ కంట్రోల్‌కి నియంత్రణ అధికారాన్ని కల్పించింది.

**కోర్ట్ ఆఫ్ డైరక్టర్స్ (COD) :** కంపెనీ యొక్క వ్యాపార వ్యవహారాలను నిర్వహించడానికి తీసుకురావడం జరిగింది.

**ప్రాధాన్యత :**

(i) భారతదేశంలో కంపెనీ భూభాగాలని భారతదేశంలో బ్రిటీష్ పరిపాలన ప్రాంతాలు అని పేర్కొనడం జరిగింది.

(ii) భారతదేశ పాలనలో కంపెనీ వ్యవహారలపై బ్రిటిష్ ప్రభుత్వానికి సర్వోన్నత అధికారం ఇచ్చింది.

(iii) గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లోని సభ్యుల సంఖ్యను 4 నుండి 3 కి తగ్గించింది.

**4. చార్టర్ చట్టాలు :**

బ్రిటీష్ పార్లమెంటు కంపెనీ పాలన కాలంలో భారతదేశంలో తీసుకువచ్చిన చట్టాలు

**ఎ) చార్టర్ చట్టం – 1793**

(i) : కంపెనీ పరిపాలనను ప్రతి 20 సంవత్సరాలకు ఒకసారి పునరిద్ధరిస్తారు.

(ii) గవర్నర్ జనరల్ కౌన్సిల్ తీర్మానాలపై విస్తృత అవకాశాలు (వీటో అధికారం) కల్పించారు.

(iii) లండన్‌లో భారత వ్యవహారాలకు చెందిన బోర్డు ఆఫ్ కంట్రోల్ సభ్యుల కార్యాలయ జీత భత్యాలను ఈస్టిండియా కంపెనీ భరించాల్సి ఉంటుంది.

**బి) చార్టర్ చట్టం – 1813 :**

(i) కంపెనీకి సంబంధించిన వ్యాపార, వాణిజ్య వ్యవహారల గుత్తాధిపత్యాన్ని పాక్షికంగా రద్దుచేయడం జరిగింది. తేయాకు, చైనాతో వ్యాపారం విషయంలో మినహాయింపు ఇవ్వడం జరిగింది.

(ii) భారత్‌లో ఆంగ్ల విద్యా వ్యాప్తికై ప్రతి సంవత్సరం 1 లక్ష రూపాయలు కేటాయించడం జరిగింది.

(iii) మతవ్యాప్తి కొరకు క్రైస్తవ మిషనరీలకు స్వేచ్ఛనివ్వడం జరిగింది.

(iv) స్థానిక స్వపరిపాలన సంస్థలకు పన్నులు విధించే అవకాశం కల్పించారు.

**(సి) చార్టర్ చట్టం – 1833 :**

(i) కంపెనీ యొక్క వాణిజ్య అధికారులను పూర్తిగా రద్దుచేయడం జరిగింది. కంపెనీ కేవలం పరిపాలన సమితిగానే మిగిలింది.

(ii) గవర్నర్ జనరల్ ఆఫ్ బెంగాల్‌ను గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియాగా మారుస్తూ మొత్తం బ్రిటిష్ పాలిత ప్రాంతాలను ఒకే తాటిపైకి తీసుకురావడం జరిగింది.

(iii) భారతదేశపు మొట్టమొదటి గవర్నర్ జనరల్‌గా విలియం బెంటిగ్ నియమింపబడ్డారు.

(iv) 1833 చార్టర్ చట్టంకు మందు ఏర్పడిన శాసనాలను రెగ్యులేషన్స్ అని, తర్వాత ఏర్పడిన శాసనాలను చట్టాలు (Acts) అని పిలవడం జరిగింది.

(v) సివిల్ సర్వంట్ల ఎంపిక కోసం మొట్టమొదటిసారిగా బహిరంగ పోటీ పరీక్షల విధానాన్ని తీసుకువచ్చి భారతీయులను తీసుకువచ్చే ప్రయత్నం చేసింది. అయితే కోర్ట్ ఆఫ్ డైరక్టర్స్ నిరాకరించడంతో ఇది అమలులోనికి రాలేదు.

(vi) గవర్నర్ జనరల్ కౌన్సిల్‌ను విస్తృత పరిచి లార్ట్ మెకాలేను లామెంబర్‌గా తీసుకోవడం జరిగింది.

(vii) బానిస వ్యవస్థ రద్దుకు ప్రయత్నించినప్పటికి, దీని అమలును లార్ట్ ఎలినబరో వ్యతిరేకించడంతో నిలిపివేశారు.

(viii) ఈ చట్టాన్ని కేంద్రీకృత ప్రక్రియకు తుది మెట్టుగా వర్ణిస్తారు.

**(డి) చార్టర్ చట్టం – 1853**

1793 నుండి 1853 వరకు బ్రిటీష్ పార్లమెంటు ఆమోదించిన చట్టాలలో ఇది చివరిది.

(i) ఈ చట్టం గవర్నర్ జనరల్ కౌన్సిల్ యొక్క శాసనాధికారాల నుండి కార్యనిర్వహక అధికారాలను మొదటిసారిగా వేరుచేయడం జరిగింది మరియు కార్యనిర్వహక వర్గం, శాసనసభ కౌన్సిల్‌కు బాధ్యత వహించే పద్ధతిని ప్రవేశపెట్టింది. కావున భారతదేశంలో పార్లమెంటరీ ప్రభుత్వ ఏర్పాటుకు ఈ చట్టం పునాదులు వేసినట్లు చెప్పవచ్చు. ఇది ఒక రాజ్యాంగపరమైన మైలురాయిగా చెప్పవచ్చు.

(ii) గవర్నర్ జనరల్ కౌన్సిల్‌లో గల 4గురు సభ్యులకు అధనంగా 6 గురిని చేర్చి ''గవర్నర్ జనరల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌గా'' మార్చారు. దీనిని మినీ పార్లమెంటుగా అభివర్ణించవచ్చు.

(iii) కంపెనీ యొక్క హక్కులను ఇదివరకు వలె పొడిగించలేదు.

(iv) ఈ చట్టం సివిల్ సర్వీసెస్ పోటీ పరీక్షల్లో భారతీయులకు అవకాశం కల్పించింది. 1854లో ఇండియన్ సివిల్ సర్వీస్‌పై లార్డ్‌మెకాలే కమిటీని నియమించడం జరిగింది.

(v) కేంద్ర లెజిస్టేటివ్ కౌన్సిల్‌లో మొదటసారిగా స్థానిక ప్రతినిధులకు అవకాశం కల్పించింది. మొత్తం 6 గురు సభ్యుల్లో వరుసుగా 4ను మద్రాసు, బొంబాయి, బెంగాల్, ఆగ్రా నుంచి తీసుకోవడం జరిగింది.

(iv) లా కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఈ క్రింది చట్టాలు తీసుకురావడం జరిగింది.

(i) సివిల్ ప్రొసిజర్ కోడ్ - 1859

(ii) ఇండియన్ పీనల్ కోడ్ - 1860

(iii) క్రిమినల్ ప్రోసిజర్ కోడ్ - 1861

## బ్రిటీష్ చక్రవర్తి పాలన (1858–1947)

**1. భారత ప్రభుత్వ చట్టం, 1858:**

మొదటి స్వాతంత్ర్య సంగ్రామం - 1857 (సిపాయి తిరుగుబాటు) నేపథ్యంలో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

**లక్షణాలు :** (i) భారతప్రభుత్వ చట్టం 1858ను ''గుడ్ గవర్నర్‌మెంట్ ఆక్ట్''గా పిలుస్తారు. భారతదేశంలో మంచి పరిపాలన అందించాలని తీసుకువచ్చిన చట్టంగా పేర్కొన్నారు.

(ii) ఈస్ట్ ఇండియా కంపెనీని రద్దు చేయడం ద్వారా కంపెనీ యొక్క రెవెన్యూ, భూభాగాలు మరయు పరిపాలన అధికారాలు పూర్తిగా బ్రిటీష్ చక్రవర్తి పాలనలోనికి రావడం జరిగింది.

(iii) గవర్నర్ జనరల్ ఆఫ్ ఇండియా అనే హోదావైస్రాయ్ ఆఫ్ ఇండియాగా మారుతుంది. భారతదేశ మొదటి వైస్రాయ్‌గా లార్ట్ కానింగ్ నియమింపబడ్డారు. ఇతను బ్రిటీష్ చక్రవర్తికి ప్రతినిధిగా వ్యవహరిస్తారు.

(iv) ఇది వరకు ఉన్న బోర్డు ఆఫ్ కంట్రోల్, కోర్ట్ ఆఫ్ డైరక్టర్స్‌ను రద్దుచేసి ద్వంద్వ పాలన ముగింపునకు నాంది పలికింది ఈ చట్టం.

(v) కొత్తగా భారత రాజ్యకార్యదర్శి (Secretary State for India) అనే పదవిని ఏర్పరిచింది. ఇతడు బ్రిటీష్ మంత్రివర్గానికి చెందినవాడు. భారతదేశ పరిపాలనపై ఇతనికి నియంత్రణ ఉంటుంది. ఇతడు బ్రిటీష్ పార్లమెంటుకు బాధ్యత వహిస్తాడు.

**లోపాలు :**

(i) ఇంగ్లాండ్ నుండి భారత ప్రభుత్వం నియంత్రించబడింది.

(ii) 1858 చట్టం చాలావరకు పరిపాలనా యంత్రాంగాన్ని మెరుగుపరచడానికి ఉద్దేశించినది అయినప్పటికి భారతదేశ పరిపాలనలో ఎటువంటి మార్పులను తీసుకురాలేకపోయింది.

**కౌన్సిల్ చట్టాలు :** బ్రిటీష్ చక్రవర్తి కాలంలో బ్రిటీష్ పార్లమెంటు తీసుకువచ్చిన చట్టాలను కౌన్సిల్ చట్టాలుగా పేర్కొంటారు.

దేశ పరిపాలనలో భారతీయులకు కొంతమేరకు భాగస్వామ్యం కల్పించాలనే ఉద్దేశంతో ఈ కౌన్సిల్ చట్టాలను తీసుకురావడం జరిగింది.

## కౌన్సిల్ చట్టం – 1861 :

(i) ఈ చట్టాన్ని భారత రాజ్యాంగ రాజకీయ చరిత్రలో ఒక ప్రముఖమైన మైలురాయిగా చెప్పవచ్చు. ఎందువలన అనగా మొట్టమొదటిసారిగా భారతీయులకు భారతదేశ శాసన నిర్మాణ ప్రక్రియలో ప్రాతినిధ్యం కల్పించడం జరిగింది.

(ii) బెనారస్ రాజు (దేవ్ నారాయణ్ సింగ్), పాటీయల రాజు (రాజా నరేంద్రసింగ్) మరియు సర్ దినకర్ రావులను లెజిస్లేటివ్ కౌన్సిల్‌కు నామినేటెడ్ చేయడం జరిగింది.

(iii) బాంబే మరియు మద్రాసు ప్రెసిడెన్సీల శాసన అధికారాలను తిరిగి పునరుద్ధరించటమే కాకుండా వికేంద్రీకరణ ప్రక్రియకు ఈ చట్టం నాంది పలికింది. కావున అదనంగా నూతన లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌ను ఏర్పాటు చేసింది.

ఉదా : బెంగాల్ - 1862, నార్త్ - వెస్ట్ ఫ్రాటైర్ - 1866, పంజాబ్ - 1897

(iv) లార్డ్ కానింగ్ కాలంలో మొట్టమొదటిసారిగా ఫోర్ట్ పోలియో విధానం (మంత్రిత్వ శాఖల కేటాయింపు) తీసుకువచ్చారు.

(v) అత్యవసర పరిస్థితుల్లో లెజిస్లేటివ్ కౌన్సిల్ అనుమతి లేకుండానే వైస్రాయ్‌కు ఆర్డినెన్స్‌ను జారీ చేసే ప్రత్యేక అధికారాన్ని కల్పించింది.

(vi) ఈ చట్టం నూతనంగా బడ్జెట్‌ను ప్రవేశపెట్టే విధానాన్ని ప్రారంభించింది.

## కౌన్సిల్ చట్టం – 1892 :

(i) ఇది లెజిస్లేటివ్ కౌన్సిల్స్ విధులను ఇది విస్తృతం చేసింది. బడ్జెట్‌పై మాట్లాడే అధికారాన్ని మరియు ప్రభుత్వాన్ని ఉద్దేశించి ప్రశ్నలు వేసే అధికారాన్ని ఈ చట్టం సభ్యులకు ఇచ్చింది.

(ii) కేంద్ర మరియు ప్రావిన్సియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌లో అనధికార సభ్యుల సంఖ్యను పెంచడం జరిగింది.

(iii) కేంద్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ నందు అనధికార సభ్యులను వైస్రాయ్ ప్రముఖంగా ప్రావిన్షియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్, బొంబాయి ఛాంబర్ ఆఫ్ కామర్స్ మొదలగు సభ్యుల సలహాల మేరకు నియమిస్తాడు.

(iv) ప్రావిన్షియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని అనధికార సభ్యులను సదరు ప్రావిన్స్‌ల గవర్నర్‌లు ప్రముఖంగా ముఖ్యమైన అధికారులు మరియు ఇతర వ్యాపార వర్గాల వారి సిఫార్సులు మేరకు నియమిస్తారు.

(v) ఈ చట్టంలో ''ఎన్నిక'' అనే పథం ప్రత్యక్షంగా వాడబడలేదు. పరోక్షంగా నామినేషన్ అని పేర్కొనడం జరిగింది.

## మింటో – మార్లే చట్టం – 1909

(i) అప్పటికి భారతరాజ్య కార్యదర్శిగా లార్డ్ మార్లే మరియు భారత వైస్రాయ్‌గా లార్డ్‌మింటో వ్యవహరించడంతో ఈ చట్టాన్ని మింటో - మార్లే సంస్కరణలుగా కూడా పిలుస్తారు.

(ii) కేంద్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని సభ్యుల సంఖ్యను 16 నుంచి 60కి పెంచుతూ ప్రావిన్స్‌ల లెజిస్లేటివ్ కౌన్సిల్‌లోని సభ్యుల సంఖ్యను మాత్రం ఆయా ప్రావిన్స్‌లను బట్టి సజాతీయంగా ఉంచలేదు.

(iii) కేంద్ర లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో అధికార మెజారిటీని, ప్రావిన్స్‌ల లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో అనధికార మెజారిటీని కలిగి ఉండేలా నిర్దేశించడమైనది.

(iv) ఈ చట్టం పరిమిత ప్రాతిపదికపై మొదటిసారిగా ఓటింగ్ విధానంను ప్రవేశపెట్టడం జరిగింది.

(v) వైస్రాయ్ మరియు గవర్నర్‌ల కార్యనిర్వాహక మండలిలో మొదటిసారిగా భారతీయులకు సభ్యత్వాన్ని కల్పించారు. వైస్రాయ్ కార్యనిర్వక మండలిలో చేరిన మొదటి భారతీయుడు సత్యేంద్ర ప్రసాద్ సిన్హా. ఇతనిని లా మెంబర్‌గా నియమించడం జరిగింది.

(vi) భారత్‌లోని ముస్లింకు మతపరమైన ప్రాతినిధ్యాన్ని కల్పించింది. వీరికి ప్రత్యేక నియోజకగణాల (Separate electorate) ఏర్పాటు చేసారు. దీని ప్రకారం ముస్లిం సభ్యులను ముస్లిం ఓటర్లే ఎన్నుకొనే విధానం తీసుకువచ్చారు. ఈ చట్టం దేశ విభజనకు నాంది పలికింది. ఈ కారణంగా లార్ట్ మింటోను మత నియోజక వర్గాల పితామహుడిగా పేర్కొంటారు.

(vii) ఈ చట్టం ప్రెసిడెన్సీ కార్పోరేషన్లకు, విశ్వవిద్యాలయాలకు, భూస్వాములకు, వ్యాపార సంస్థలకు ప్రత్యేక ప్రాతినిధ్యంను కల్పించటంతో పాటు కేంద్ర, రాష్ట్ర మండలిలో పోటీ చేసే అభ్యర్థులకు ఖచ్చితమైన అర్హతలను నిర్ణయించింది.

## భారత ప్రభుత్వ చట్టం – 1919

లార్ట్ మాటింగ్ భారత రాజ్య కార్యదర్శిగా మరియు లార్ట్ ఛేమ్స్ ఫర్డ్ భారత వైస్రాయ్‌గాను వ్యవహరిస్తూ ఈ క్రింది సంస్కరణలను తీసుకురావడం కారణంగా ఈ చట్టాన్ని మాంటింగ్ ఛేమ్స్ ఫర్డ్ సంస్కరణలుగా పేర్కొనవచ్చు.

(i) భారతదేశంలో క్రమంగా బాధ్యతాయుత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం తమ ఆశయంగా బ్రిటీష్ ప్రభుత్వం ఆగష్టు 20, 1917న ఆగష్టు డిక్లరేషన్‌ను విడుదల చేసింది. ఈ నేపథ్యంలో ఏర్పడినదే భారత ప్రభుత్వ చట్టం 1919.

(ii) నూతనంగా లెజిస్లేటివ్ కౌన్సిల్స్‌ను పునరుద్ధరించి వివిధ అంశాలపై అధికారాలను కేంద్ర లెజిస్లేటివ్ కౌన్సిల్ మరియు ప్రొవిన్షియల్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌ల మధ్య విభజించడం జరిగింది. తద్వారా కేంద్రం మరియు ప్రావిన్స్‌లు తమ తమ అంశాలపై శాసనాలు ఏర్పర్చుకునేలా వెసులుబాటు లభించింది. ఈ అంశం ప్రస్తుతం రాజ్యాంగంలోని 7వ షెడ్యూల్‌ను ప్రతిబింబిస్తుంది.

(iii) ఈ చట్టం కేంద్రంలో ద్విసభ విధానాన్ని (Bicameralism) మరియు రాష్ట్రాలలో (ప్రావిన్స్‌లలో) ద్వంద్వపాలననూ (డయార్కీ)ను తీసుకురావడం జరిగింది.

**ద్విసభ విధానం :** కౌన్సిల్ ఆఫ్ స్టేట్స్ (ఎగువ సభ) లెజిస్లేటివ్ అసెంబ్లీ (దిగువ సభ)

**ద్వంద్వ పాలన (డయార్కి) :** ప్రావిన్సియన్ జాబితాలోని అంశాలను రెండుగా విభజించడం జరిగింది.

**(a) ట్రాన్స్‌ఫర్డ్ జాబితా :** దీనిలో ప్రాధాన్యతలేని అంశాలను అనగా పారిశుధ్యం, ఆరోగ్యం వంటి శాఖలను భారతీయ మంత్రులకు అప్పగించడం జరిగింది. వీరు శాసనసభకు సమిష్ట బాధ్యత వహించేలా చట్టంలో మార్పులు తీసుకువచ్చారు.

**(b) రిజర్వ్‌డ్ జాబితా :** వీటిలో ప్రాధాన్యత కలిగిన అంశాలను ముఖ్యంగా రెవెన్యూ, విదేశీ వ్యవహారాలు, ఆర్థికం వంటి అంశాలను గవర్నర్ జనరల్‌కు అప్పగించడం జరిగింది. ఈయన శాసనసభకు బాధ్యత వహించడు. ఈ విధంగా విభజించి పరిపాలించడం వలన ద్వంద్వ పాలన (డయార్కి) అంటారు.

(iv) ఈ చట్టం దేశంలో మొదటిసారిగా ప్రత్యక్ష ఎన్నికలను ప్రవేశపెట్టింది. ఆస్తి పన్ను చెల్లింపు మరియు విద్యా ప్రాతిపదికలపై మరియు కొంతమంది ప్రముఖులకు మాత్రమే పరిమితమైన ఓటింగ్‌ను కల్పించడం జరిగింది.

(v) మత ప్రాతిపదికన నియోజక వర్గాలను క్రైస్తవులకు, సిక్కులకు, యురోపియన్‌లకు మరియు ఆంగ్లో ఇండియన్‌లకు కూడా విస్తరింపజేసారు.

(vi) వైస్రాయ్ కార్య నిర్వహక మండలిలో గల ఆరుగురు సభ్యులలో ముగ్గురు భారతీయులకు ప్రాతినిధ్యం కల్పించారు (కమాండర్ ఇన్ చీఫ్ మినహా)

(vii)కేంద్ర బడ్జెట్ నుండి ప్రావిన్సియల్ బడ్జెట్‌ను వేరుచేయడం ద్వారా ప్రావిన్స్‌లకు తమకు తామే బడ్జెట్‌ను రూపొందించుకునే అధికారం లభించింది.

(viii)లీ కమిషన్ సూచన మేరకు కేంద్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్‌ను 1926లో ఏర్పాటు చేయడం జరిగింది.

(ix) లండన్‌లో భారతహైకమిషనర్ పదవిని సృష్టించి అతనికి భారత రాజ్యకార్యదర్శికి గల కొన్ని విధులను బదిలీ చేసింది.

(x) పబ్లిక్ అకౌంట్స్ కమిటిని ఏర్పాటు చేయడం జరిగింది (1921)

(xi) భారత ప్రభుత్వ పనితీరుని పరిశీలించి దాని పని విధానం గూర్చి చట్టం అమలులోనికి వచ్చిన పది సంవత్సరాలలో నివేదిక సమర్పించటానికి ఒక చట్టబద్ధమైన సంఘం (స్టాట్యూటరీ కమిషన్)ను ఈ చట్టం ఏర్పరిచింది.

## సైమన్ కమిషన్ 1927–1930

(i) భారతదేశంలో నూతన రాజ్యాంగ ఏర్పాటును అధ్యయనం చేయుటకు పరిగణనలోకి తీసుకోవల్సిన అంశాలపై నివేదికను తయారుచేయడానికి 1927 సం॥లో అప్పటి బ్రిటిష్ ప్రధాని స్టాన్లీ బాల్డ్విన్, సర్‌సైమన్ అధ్యక్షతన 7గురు సభ్యులతో కూడిన ఒక చట్టబద్ధమైన కమిషన్ (Statutory) ఏర్పాటు చేయడం జరిగింది.

(ii) ఈ కమిషన్ లోని సభ్యులందరూ బ్రిటీషర్స్ కావడంతో ఈ కమిషన్‌ను మెజార్టీ పార్టీలు బహిష్కరించాయి.

(iii) ఈ కమిషన్ తన తుదినివేదికను 1930లో సమర్పించింది.

**సిఫార్సులు :**

(i) భారతదేశంలో సమైఖ్య తరహా ప్రభుత్వ విధానాన్ని ఏర్పాటు చేయవల్సిందిగా సూచించింది.

(ii) ప్రావిన్సులలో ప్రవేశపెట్టిన ద్వంద్వ ప్రభుత్వ పాలనను రద్దుచేయల్సిందిగా పేర్కొన్నది.

(iii) మతపరమైన నియోజక గణాలను కొనసాగించవల్సిందిగా పేర్కొంది.

(iv) భాషా ప్రయుక్త రాష్ట్రాల ఏర్పాటును సిఫార్స్ చేసింది.

(v) డొమినియం స్టేటస్ (పాక్షిక స్వయం ప్రతిపత్తి)తో కూడుకున్న స్వాతంత్ర్యాన్ని తిరస్కరించింది.

**నోట్ :** ఈ కమిషన్ యొక్క సూచనలను పరిశీలించడానికి బ్రిటీష్ ప్రభుత్వం మూడు రౌండ్ టేబుల్ సమావేశాలను ఏర్పాటు చేయడం జరిగింది.

**కమ్యూనల్ అవార్డు (1932) :** మైనార్టీల ప్రాతినిధ్యం కోసం ఒక పథకాన్ని రామ్‌సే మెక్ డోనాల్డ్ ఆగష్టు, 1932లో ప్రకటించారు. దీనినే కమ్యునల్ అవార్డు అంటారు. ఇంతకు ముందు ఉన్న ప్రత్యేక మత నియోజక వర్గాలతో పాటు బడుగు కులాలు (షెడ్యూల్) కూడా ప్రత్యేక నియోజకవర్గాలు తీసుకువచ్చే ప్రయత్నం.

1935, ఫిబ్రవరిలో 1935 - భారత ప్రభుత్వ చట్టం బిల్‌ను కామన్ సభలో ప్రవేశపెట్టాలి. 1935 జూలైలో బిల్లు ఆమోదం పొందడంతో భారత ప్రభుత్వ చట్టం - 1935గా రూపొందింది.

## 1935 – భారత ప్రభుత్వ చట్టం – ముఖ్యాంశాలు

1. ఈ చట్టం అఖిల భారత సమాఖ్య వ్యవస్థను ప్రతిపాదించింది. సమైఖ్యలో భారతదేశంలోని రాష్ట్రాలు, అప్పటి స్వతంత్ర్య సంస్థానాలు చేరుతాయి. ఈ రెండింటిలో భారత రాష్ట్రాలలో కొంత ప్రజాస్వామిక ధోరణి ఉన్న ప్రభుత్వం వుండగా, స్వతంత్ర్య సంస్థానాలు మాత్రం బ్రిటీష్ ప్రభుత్వ నియంత్రణలో ఉన్నాయి.
2. భారత ప్రభుత్వ చట్టం ఒక సమైఖ్య సభ (ఫెడరల్ అసెంబ్లీ)నూ, ఒక రాజ్య సభ (కౌన్సిల్ ఆఫ్ స్టేట్)నూ ప్రతిపాదించింది. సమైఖ్య సభకు రాష్ట్రాల 250 మంది ప్రతినిధుల్నీ, సంస్థానాలు 125 మంది ప్రతినిధుల్ని పంపుతాయి. రాజ్యసభకు 156 మంది ప్రతినిధుల్ని రాష్ట్రాలు, 104 మంది సభ్యులను సంస్థానులు పంపుతాయి. సంస్థానాల ప్రతినిధుల్ని సంస్థానాదీశులే ఎంపికచేస్తారు. రాష్ట్రాల ప్రతినిధులను వివిధ వర్గాల మధ్య నిర్ణయించిన దామాషాను అనుసరించి ఎన్నుకోవడం జరుగుతుంది.

3. పరిపాలన విషయాలను మూడు వర్గాలుగా విభజించడం జరిగింది.

1. సమైఖ్య ప్రభుత్వం మాత్రమే నిర్వహించే సమైఖ్య విషయాలు (ఫెడరల్ జాబితా - 59)

2. రాష్ట్రాలు మాత్రమే నిర్ణయించే రాష్ట్ర విషయాలు (ప్రావిన్షియల్ జాబితా - 54)

3. ఉమ్మడి విషయాలు (36) : ఈ విషయంలో సమైఖ్య ప్రభుత్వంగాని, రాష్ట్ర ప్రభుత్వము గాని శాసనం చేయవచ్చు.

పై మూడు వర్గాలు కాకుండా అవశిష్ట విషయాలు ఏదైనా తలెత్తితే గవర్నర్ జనరల్ తనే విచక్షణాధికారంతో వాటిని ఏ పట్టికలో చేర్చవచ్చునో నిర్ణయిస్తాడు.

**నోట్ :** ప్రిన్సిలిస్టేట్స్ సమైఖ్యలో చేరకపోవడంతో ఈ చట్టం అమలులోనికి రాలేదు ఫలితంగా 1919 చట్టంను అనుసరించడం జరిగింది.

4. 1935 భారత ప్రభుత్వం చట్టం కేంద్రంలో ద్వంద్వ పాలన సూత్రాన్నీ (డయార్కే)ను, రాష్ట్రాలలో ద్విసభ విధానం తీసుకురావడం జరిగింది.

**నోట్ :** సంస్థానాధీశులు విలీనానికి సమ్మతించని కారణంగా సమైఖ్య ప్రభుత్వం అవతరించలేదు కావున డయార్కి ఆచరణలోనికి రాలేదు.

అప్పటికి ఉన్న 11 ప్రావిన్స్‌లకుగాను 6 ప్రావిన్స్‌లలో మాత్రమే ద్విసభ విధానం ప్రవేశపెట్టడం జరిగింది.

6 ప్రావీన్స్‌లు - బీహార్, బెంగాల్, బాంబే, మద్రాసు, అస్సాం, యునైటెడ్ ప్రావిన్స్.

5. భారత వ్యవహారాల కార్యదర్శి ఆధ్వర్యంలో ఉండే ఇండియా కౌన్సిల్ చట్టం 1858 రద్దు చేయడం జరిగింది. భారత రాజ్యకార్యదర్శికి సలహాలు ఇచ్చే బృందాన్ని ఏర్పాటుచేయడం జరిగింది.

6. ఈచట్టం మతప్రాతినిధ్య సూత్రాన్ని బలహీనవర్గాలకు (షెడ్యూల్ కులాలకు), స్త్రీలకు మరియు కార్మికులకు పొడిగించడం జరిగింది.

7. మొత్తం జనాభాలో కేవలం 10.6% మందికి మాత్రమే ఓటు హక్కును కల్పించింది.

8. దేశంలో క్రెడిట్ మరియు కరెన్సీ నియంత్రణ కొరకు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియాను ఏర్పాటు చేసింది.

9. ఈ చట్టం ఫెడరల్ సర్వీసు కమిషన్‌ను మాత్రమే కాక ప్రావిన్స్‌లలో పబ్లిక్ సర్వీసు కమిషను మరియు జాయింట్ పబ్లిక్ సర్వీసు కమిషన్‌ను ఏర్పాటు చేసింది.

10. ఫెడరల్ కోర్టును స్థాపించాలని ఈ చట్టం పేర్కొన్నది.

11. భారత ప్రభుత్వ చట్టం 1935, గవర్నర్ జనరల్‌కు విశేష అధికారాలను ఇచ్చింది. కావున అత్యవసర పరిస్థితుల్లో సమైఖ్య వ్యవస్థను రద్దుచేయగలదు.

**లోపాలు :**

1. చాలా విషయాలలో శాసనసభలకు చట్టాలు చేసే అనుమతిని నిరాకరించడం జరిగింది.

2. గవర్నర్‌కు మంత్రుల నిర్ణయాలను తోసిపుచ్చే అధికారాలను ఇవ్వడం జరిగింది. మరొక అంశం : చట్టాన్ని సవరించే అధికారం కేవలం బ్రిటీష్ ప్రభుత్వానికి మాత్రమే ఉంటుంది.

★ **విమర్శ :** 1935 - భారత ప్రభుత్వ చట్టంను కాంగ్రెస్ వాదులు, ముస్లిమ్‌లీగ్, సిక్కులు అంతా విమర్శించారు. ''ఇంజన్ లేకుండా, బ్రేకులతో నిండిన యంత్రం'' అని నెహ్రూ 1935 చట్టాన్ని అభివర్ణించాడు.

★ చట్టం ప్రతిపాదించింది ''పూర్తిగా కుళ్ళిపోయిన వ్యవస్థ'' అని జిన్నా వ్యాఖ్యానించాడు.

★ చట్టం బూటకపు ప్రజాస్వామ్యాన్ని ప్రతిపాదించిందని మూలవీయ విమర్శించాడు.

★ భారత వ్యతిరేక చట్టంగా ప్రముఖ కాంగ్రెస్ వాది సి.వై. చింతామని పేర్కొన్నారు.

## భారత స్వాతంత్ర్య చట్టం – 1947

జూన్ 30, 1948 నాటికి భారతదేశంలో బ్రిటీష్ పాలన అంతమవుతుందని బ్రిటీష్ ప్రధానమంత్రి క్లెమెంట్ అట్లీ ఫిబ్రవరి 20, 1947న ప్రకటించారు. దీని తర్వాత బాధ్యతాయుతమైన అధికారాన్ని భారతీయులకు బదిలి చేయడం జరుగుతుందని కూడా ఆయన చెప్పారు. జూన్ 3, 1947 నాడు భారత వైస్రాయ్ లార్డ్‌మౌంట్ బాటన్ విభజన ప్రణాళికను ముందుకు తెచ్చారు. దీనిని మౌంట్ బాటన్ ప్లాన్ అని అంటారు. ఈ ప్లాన్‌ను కాంగ్రెస్ మరియు ముస్లింలీగ్ ఆమోదించాయి. వెంటనే దీని ప్రకారం భారత స్వాతంత్ర్య చట్టం, 1947 ఆమోదించడం జరిగింది.

**చట్టంలోని ముఖ్యాంశాలు :**

1. ఈ చట్టం ప్రకారం ఆగష్టు 15, 1947 నుండి భారతదేశం ఒక స్వతంత్ర్య సార్వభౌమాధికార రాజ్యంగా ఉంటుంది.
2. భారతదేశం రెండు స్వతంత్ర్య డొమీనియన్లుగా విభజింపబడుతుంది. బ్రిటీష్ కామన్ వెల్త్ నుండి విడిపోయే హక్కు కూడా వీటికి ఉంటుంది.
3. ఈ చట్టం వైస్రాయ్ పదవిని రద్దుచేసింది. ప్రతీ డొమీనియన్‌కు (రాజ్యం) ఒక గవర్నర్ జనరల్‌ను నియమించాలని అతనిని డొమినియన్ క్యాబినెట్ సలహాపై బ్రిటీష్ నియమిస్తాడని పేర్కొంటుంది.
4. స్వాతంత్ర్యచట్టం 1947లో సహా బ్రిటీష్ పార్లమెంటు చేసిన ఏ చట్టాన్నైనా రెండు డొమీనియన్‌లు వాటి రాజ్యాంగ పరిషత్‌లను రద్దుచేసుకోవడమే కాక వారి యొక్క నూతన రాజ్యాంగాలను తామే రూపొందించుకొని అమలు చేసుకోవచ్చు.
5. ప్రిన్సిలిస్టేట్స్ (స్వదేశీ సంస్థానాలు) భారత డొమినియన్‌లో గానీ, పాకిస్తాన్ డొమినియన్‌లో గానీ లేదా స్వతంత్ర్యంగానైనా ఉండవచ్చని ఈ చట్టం పేర్కొంది.
6. భారత రాజ్య కార్యదర్శి పదవికూడా రద్దు అవుతుందని అతను విధులను కామెన్‌వెల్త్ వ్యవహారాల రాజ్య సెక్రటరీకి బదిలీ అవుతాయని చట్టం పేర్కొంటుంది.
7. కొత్త రాజ్యాంగాలను ఏర్పాటు చేసుకొనే వరకు రెండే డొమినియన్లు మరియు ప్రావిన్స్‌లో 1935 భారత ప్రభుత్వ చట్టాన్ని అనుసరించవచ్చునని ఇది పేర్కొంటుంది.
8. ఇంగ్లాండు రాజుకు గల రాజరికమైన బిరుదుల నుండి ఎంపరర్ ఆఫ్ ఇండియా అనే బిరుదును తొలగించడం జరిగింది.
9. భారత ర్యాకార్యదర్శిచే రిజర్వు అయిన పదువులు మరియు సివిల్ సర్వెంట్‌ల నియమకాలని ఈ చట్టం ఆపేసింది. ఆగష్టు 15,1947 కంటే ముందు నియమించబడిన సివిల్ సర్వీస్ సభ్యులు తమ ప్రయోజనాలను ఈ రోజు వరకు పొందుతారు.
10. ఆగష్టు 15, 1947 అర్థరాత్రి బ్రిటీష్ పాలన అంతమైంది. కొత్తగా ఏర్పడిన ఇండియా, పాకిస్తాన్ డొమినియన్లకు అధికారం బదిలీ అయింది. లార్డ్‌మౌంట్ బాటిన్ కొత్తగా ఏర్పడిన భారత డొమినియన్‌కు గవర్నర్ జనరల్ అయ్యారు. స్వతంత్ర్య భారతదేశానికి ప్రధానమంత్రిగా జవహర్‌లాల్ నెహ్రూచేత ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు.
11. 1946లో ఏర్పడిన రాజ్యాంగ నిర్మాణసభ భారత డొమినియన్‌కు తాత్కాలిక పార్లమెంటు అయింది.

**తాత్కాలిక క్యాబినెట్ సభ్యులు – 1946**

| క్రమసంఖ్య సభ్యులు | మంత్రిత్వ శాఖ (ఫోర్ట్‌ఫోలియో) |
|---|---|
| 1. జవహర్‌లాల్ నెహ్రూ | విదేశీ వ్యవహారాలు మరియు కామన్‌వెల్త్ సంబంధాలు |
| 2. సర్ధార్ వల్లభాయ్‌పటేల్ | హోం, సమాచారం మరియు ప్రసారాలు |
| 3. డా ॥ రాజేంద్రప్రసాద్ | ఆహారం మరియు ప్రసారాలు |
| 4. డా ॥ జాన్ మత్తయ్ | పరిశ్రమలు మరియు పౌర సంబంధాలు |
| 5. బాబూ జగ్జీవన్‌రావ్ | కార్మికశాఖ |
| 6. సర్ధార్ బల్దేవ్‌సింగ్ | రక్షణశాఖ |
| 7. సి.హెచ్.బాబూ | పబ్లిక్‌వర్క్స్, మైన్స్ మరియు విద్యుచ్ఛక్తి |
| 8. లియాఖత్ ఆలీఖాన్ | ఆర్థికశాఖ |
| 9. అబ్దుల్ రబ్‌నిస్తార్ | తపాలాశాఖ మరియు విమానయానం |
| 10.ఆసిఫ్ ఆలీ | రైల్వేలు మరియు రవాణా |
| 11.సి. రాజగోపాలచారి | విద్యా మరియు కలలు |
| 12.ఐ.ఐ. చంద్రీగర్ | వాణిజ్యం |
| 13.గజ్‌నాఫర్ ఆలీఖాన్ | ఆరోగ్యశాఖ |
| 14జొగిందర్ నాథ్ | మండల్‌న్యాయశాఖ |

# 2 CHAPTER

# భారత రాజ్యాంగ నిర్మాణం
# (Making of the Indian Constitution)

**రాజ్యాంగ పరిషత్ :**

(i) భారత దేశానికి ఒక రాజ్యాంగ నిర్మాణ సభ ఉండాలని మొదటిసారిగా భారతదేశంలో కమ్యూనిస్ట్ ఉద్యమనేత అయిన ఎం.ఎన్.రాయ్. (మానవేంద్రనాథ్ రాయ్) ప్రతిపాదించారు.

(ii) 1918-ఢిల్లీలో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో భారత్‌కు ఒక స్వంత రాజ్యాంగం అవసరం అని తీర్మానించింది.

(iii) బ్రిటీష్ పార్లమెంట్‌కు 1922లో సమర్పించిన కామన్‌వెల్త్ ఆఫ్ ఇండియా బిల్లులో భారత రాజ్యాంగ ఏర్పాటును ప్రతిపాదించారు.

(iv) 1936 ఫైజాపూర్‌లో జరిగిన భారత జాతీయ కాంగ్రెస్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంగా రాజ్యాంగ పరిషత్ ఏర్పాటుకు తీర్మానం చేసింది.

(v) బ్రిటీష్ వారు 1940 ఆగష్టు ప్రతిపాదనం ద్వారా రాజ్యాంగ పరిషత్ ఏర్పాటును గుర్తించినప్పటికి, 1942 క్రిప్స్ ప్రతిపాదనలు ద్వారా అధికారికంగా గుర్తించారు.

**నోట్ :** భారత రాజ్యాంగ పరిషత్‌ను క్యాబినెట్ మిషన్ (1946) సూచనలను అనుసరించి ఏర్పాటు చేసారు.

| | |
|---|---|
| **నిర్మాణం :** రాజ్యాంగ నిర్మాణసభలోని మొత్తం సభ్యుల సంఖ్య | 389 |
| (i) బ్రిటీష్ పాలిత రాష్ట్రాలు (బిటి) నుండి ఎన్నుకోబడిన సభ్యుల సంఖ్య | 292 |
| (ii) స్వదేశీ సంస్థానాలకు (పిఎస్) ప్రాతినిధ్యం | 93 |
| (iii) చీఫ్ కమిషనరేట్ నుండి ప్రాతినిధ్యం వహించినవారు (సిసిపి) | 4 |

మొత్తం సభ్యులు 389 = 296 + 93 (బ్రిటీష్ ఇండియా స్వదేశీ సంస్థానాలు)

292 (బ్రిటీష్ ఇండియా) + 4 (చీఫ్ కమిషనర్‌లో ప్రాంతాలు)

ప్రావిన్సులు

(i) బ్రిటీష్ పాలిత రాష్ట్రాల ప్రావిన్సుల సభ్యులను సంబంధిత ప్రావిన్సు యొక్క విధానసభ ఎన్నుకుంటుంది. వీరిని నైష్పత్తిక ప్రాతినిధ్య పద్ధతిన ఎన్నుకోవాలి.

(ii) స్వదేశీ సంస్థానాల ప్రతినిధులు నియమింపబడ్డారు (నామినేట్ చేయడం ద్వారా)

(iii) చీఫ్ కమిషనరేట్ ప్రాంతాల నుండి ఒక్కొక్కరిని తీసుకోవడం జరిగింది.

(iv) ప్రతి 10 లక్షల (1మిలియన్) జనాభాకు ఒకరు చొప్పున ప్రాతినిధ్యం వహించారు.

(v) జనాభా ప్రాతిపదికన బ్రిటీష్‌ల ప్రావిన్సులకు కేటాయించబడిన సీట్లను మూడు ప్రధాన సముదాయాలుగా విభజించడం జరిగింది.

(i) ముస్లిం

(ii) సిక్కులు

(iii) సాధారణ సముదాయాలు

★ ముస్లింలకు మరియు సిక్కులకు మత ప్రాతిపదికన నియోజకవర్గాలు కేటాయించారు.

★ రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో కేవలం 28.5% మందికి మాత్రమే ఓటు హక్కును కల్పించారు.

★ ఈ విధంగా రాజ్యాంగ పరిషత్‌కు పరోక్షంగా మరియు నైష్పత్తిక ప్రాతినిధ్యపద్ధతిలో 1946 జూన్-జులైలో ఎన్నికలు జరిగాయి.

**దేశ విభజన తర్వాత పరిషత్ సభ్యుల సంఖ్యలో ఈ క్రింది మార్పు వచ్చింది.**

మొత్తం పరిషత్ సభ్యుల సంఖ్య 299

(i) బ్రిటీష్ పాలిత ప్రాంతాల నుండి 229

(ii) స్వదేశీ సంస్థానాల నుండి ప్రాతినిధ్యం వహించినవారు (పరోక్ష పద్ధతి) 70

(iii) రాజ్యాంగ పరిషత్‌లో నామినేట్ సభ్యుల సంఖ్య 15

**కొన్ని ముఖ్యాంశాలు :**

(i) మొదట బెంగాల్ నుండి ఎంపికయిన డా॥ బి.ఆర్. అంబేద్కర్ దేశ విభజన తర్వాత తన ప్రాతినిధ్యాన్ని కోల్పోయారు. తర్వాత అతను బాంబే రాష్ట్రము నుండి రాజ్యాంగ పరిషత్‌కు నామినేట్ చేయబడ్డారు.

(ii) రాజ్యాంగ పరిషత్ ఎన్నికల్లో ఓడిపోయిన డా॥ శ్యామ్ ప్రసాద్ ముఖర్జీ రాజ్యాంగ పరిషత్‌కు ఎంపికయ్యారు.

(iii) ఎటువంటి రాజకీయ నేపథ్యం లేకుండా తమ మేధాశక్తితో పరిషత్‌కు ఎంపిక అయినవారు.

1. సర్వేపల్లి రాధాకృష్ణ
2. ప్రొ॥ కె.టి.షా
3. హెచ్.వి.కామత్
4. గోపాలస్వామి అయ్యంగార్

### రాజ్యాంగ పరిషత్ కార్యవిధానం :

9 డిసెంబర్, 1946న రాజ్యాంగసభ మొదటిసారి సమావేశమైంది. ఈ సమావేశానికి 211 మంది సభ్యులు హాజరయ్యారు. ముస్లీంలీగ్ సమావేశాన్ని బహిష్కరించి, పాకిస్థాన్ విభజనను కోరినది. ఈ సమావేశానికి ఫ్రెంచ్ సాంప్రదాయం అనుసరించి, అందరికన్నా వయసులో పెద్దవాడైన డా॥ సచ్చినాందసిన్హాను తాత్కాలిక అధ్యక్షుడిగా మరియు ఫ్రాంక్ ఆంటోనిను ఉపాధ్యాక్షుడిగా ఎన్నుకొన్నారు. తర్వాత **11 డిసెంబర్, 1946న** డా॥ రాజేంద్రప్రసాద్‌ను శాశ్వత అధ్యక్షుడిగా మరియు హెచ్.సి.ముఖర్జీని ఉపాధ్యాక్షుడిగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా బెనగల్ నరసింహరావు (బి.ఎన్‌రావు) రాజ్యాంగ పరిషత్‌కు ముఖ్య సలహాదారుడిగా నియమింపబడ్డారు.

### ఆశయాల తీర్మానం (Objective Resolutions):

డిసెంబర్ 13, 1946న జవహార్‌లాల్ నెహ్రూ ఈ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఇది రాజ్యాంగ నిర్మాణం యొక్క మేళికతను మరియు తాత్వికతను ఇది తెలియపరుస్తుంది. రాజ్యాంగ రచనలోని అన్ని దశలలో ఈ తీర్మానం ప్రభావం ఉంది. దీని సంక్షిప్త రూపమే ప్రస్తుత రాజ్యాంగంలో పీఠికగా చెప్పవచ్చు.

ఈ తీర్మానాన్ని రాజ్యాంగ నిర్మాణ సభ 22 జనవరి, 1947 నాడు ఏకగ్రీవంగా ఆమోదించింది.

**1947-భారత స్వాతంత్ర్యం చట్టం ద్వారా ఏర్పడిన మార్పులు**

జూన్ 3, 1947 నాడు దేశవిభజన కోసం మౌంట్‌బాటన్ ప్లాన్ ఒప్పందం జరిగిన తర్వాత అప్పటివరకు రాజ్యాంగనిర్మాణ సభకు దూరంగా ఉన్న స్వదేశీ సంస్థానాలు ప్రతినిధులు క్రమంగా సభలో చేరారు. భారత డొమినియన్‌లోని ముస్లింలీగ్ ప్రతినిధులు కూడా సభలో ప్రవేశించారు.

### స్వతంత్ర భారతంలో మొదటి క్యాబినేట్ (1947 ఆగష్టు 15 నాటి ప్రభుత్వం).

| క్రమసంఖ్య వ్యక్తి | మంత్రిత్వశాఖ (ఫోర్ట్ ఫోలియో) |
|---|---|
| 1. జవహర్‌లాల్ నెహ్రూ | ప్రధానమంత్రి, విదేశీ వ్యవహారాలు |
| 2. సర్దార్ వల్లబాయ్ పటేల్ | ఉపప్రధాని, కేంద్ర హోం శాఖామంత్రి |
| 3. డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ | ఆహారం మరియు వ్యవసాయం |
| 4. మౌలానా అబ్దుల కలాం ఆజాద్ | విద్యాశాఖ |
| 5. డా॥ జాన్ మత్తయ్ | రైల్వేలు మరియు ఉపరితల రవాణా |
| 6. ఆర్.కె. షణ్ముకంశెట్టి | ఆర్థికశాఖ |
| 7. డా॥ బి.ఆర్. అంబేద్కర్ | న్యాయశాఖ |
| 8. బాబూ జగ్జీవన్‌రావు | కార్మికశాఖ |
| 9. సర్దార్ బల్‌దేవ్‌సింగ్ | రక్షణశాఖ |
| 10. రాజ్‌కుమారి అమృత్‌కౌర్ | ఆరోగ్యశాఖ |
| 11. సి.హెచ్.బాబూ | వాణిజ్యశాఖ |

| | |
|---|---|
| 12.రఫీద్ అహ్మద్ కిద్వాయ్ | కమ్యూనికేషన్స్ |
| 13.డా॥ శ్యామ్‌ప్రసాద్ ముఖర్జీ | పరిశ్రమలు మరియు పౌర సరఫరాలు |
| 14.వి. యన్ గాడ్గిల్ | పబ్లిక్‌వర్క్స్, లైసెన్స్ మరియు విద్యుచ్ఛక్తి |

**భారత స్వాతంత్ర చట్టం 1947**

ద్వారా రాజ్యాంగ నిర్మాణసభ యొక్క హోదాలో ఈ క్రింది ముఖ్యమైన మార్పులు వచ్చాయి. అవి

1. భారత రాజ్యాంగ నిర్మాణసభ పూర్తిగా సార్వభౌమ సంస్థగా మారింది. అది తన అభీష్టం మేరకు రాజ్యాంగాన్ని రచించుకోవచ్చును. ఈ చట్టం ముందు బ్రిటీష్ పార్లమెంటు, భారతదేశానికి సంబంధించిన ఏ శాసనాన్నైనా సభ రద్దు చేయవచ్చును. లేదా మార్పు చేయవచ్చును.
2. ఈ చట్టం ప్రకారం బ్రిటీష్ కామన్‌వెల్త్ నుండి స్వచ్ఛందంగా బయటకు వచ్చే హక్కును భారత్‌కు కల్పించింది.
3. స్వదేశీ సంస్థానాలు (ప్రిన్సిలి రాష్ట్రాలు) భారత్ డొమేనియన్‌లోనిగాని, పాకిస్తాన్ డోమినియన్‌లోగాని లేదా స్వతంత్ర్యంగానైనా ఉండవచ్చని ఈ చట్టం పేర్కొంటుంది.

**రాజ్యాంగ నిర్మాణసభ 3 రకాలుగా తన విధులను నిర్వహించింది**

(i) రాజ్యాంగ పరిషత్ ఏర్పడిన తర్వాత, దేశానికి స్వాతంత్రం వచ్చినవరకు (1946 జూన్-1947 ఆగష్టు 15) మధ్యలో సభ స్వతంత్ర్య భారత్‌కు రాజ్యాంగ విధులను మాత్రమే నిర్వహించింది.

(ii) స్వాతంత్ర్యం వచ్చిన నుండి, రాజ్యాంగ రచన పూర్తయిన రోజు వరకు (1947, ఆగష్టు 15 - నవంబర్ 26, 1949) వరకు రాజ్యాంగ సభ రాజ్యాంగ విధులతోపాటు, శాసనవిధులను కూడా చేయడం జరిగింది.

**నోట్ :** రాజ్యాంగ సంస్థగా సభ సమావేశమైనప్పుడు రాజేంద్రప్రసాద్ అధ్యక్షత వహించారు. సభ శాసనవిధులను నిర్వహించినప్పుడు జి.వి. మావలంకార్ అధ్యక్షత వహించేవారు.

(iii) రాజ్యాంగ రచన పూర్తి అయిన తర్వాత మొదటి పార్లమెంటు ఏర్పడిన వరకు ఈ సభ శాసనవిధులను మాత్రమే నిర్వహించింది.

**రాజ్యాంగ చట్టంగా మార్పు :**

డా॥ బి.ఆర్. అంబేద్కర్, రాజ్యాంగం యొక్క చివరి ముసాయిదాను నవంబర్ 4, 1948 నాడు నిర్మాణ సభలో ప్రవేశపెట్టడం జరిగింది. మూడు పఠనములు అయిన తర్వాత ముసాయిదా రాజ్యాంగ తీర్మానాన్ని **26 నవంబరు, 1949** నాడు ఆమోదించడం జరిగింది. సభలోని సభ్యులు మరియు అధ్యక్షులు దీనిపై సంతకం చేశారు. మొత్తం 299 మంది సభ్యులలో వాస్తవంగా హాజరై సంతకం చేసినవారు 284 మంది. భారతదేశ ప్రజలు రాజ్యాంగసభలో ఈ రాజ్యాంగాన్ని అంగీకరించి, అది శాసనము అయిన తర్వాత దానిని తమకు తాము సమర్పించుకున్న తేదీ ఇదేనని రాజ్యాంగ ప్రవేశికలో పేర్కొనడం జరిగింది.

26 నవంబరు 1949 నాడు ఆమోదించబడిన రాజ్యాంగంలో ఒక ప్రవేశిక, 395 ప్రకరణలు మరియు 8 షెడ్యూళ్లు ఉన్నాయి. రాజ్యాంగం ఆమోదించిన తర్వాతనే ప్రవేశికను ఆమోదించడం జరిగింది.

అప్పటి న్యాయశాఖ మంత్రి డా॥ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగ నిర్మాణసభలో ముసాయిదాను ప్రవేశపెట్టడం జరిగింది. సభలో జరిగిన చర్చల్లో అతను ప్రముఖ పాత్ర వహించడం జరిగింది. అందువలన భారత రాజ్యాంగ పితామహుడిగా పేర్కొనబడ్డారు. అదేవిధంగా భారత రాజ్యాంగానికి ప్రముఖ శిల్పకారుడుగా మరియు ఆధునిక మనువుగా చరిత్రలో చెప్పబడ్డారు.

(i) రాజ్యాంగం ఆమోదానికి పరిషత్ 11 సమావేశాలను నిర్వహించింది.

(ii) కామన్‌వెల్త్‌లో భారతదేశ సభ్యత్వాన్ని మే, 1949లో ధృవీకరించింది.

(iii)జాతీయజెండా జూలై 22, 1947 నాడు ఆమోదించింది.

(iv) జాతీయ గీతాన్ని (జనగణమన) మరియు జాతీయ గేయాన్ని (వందేమాతరం)ను జనవరి 24, 1950న ఆమోదించడం జరిగింది.

(v) రాజ్యాంగ పరిషత్ చివరి సమావేశంలో డా॥ రాజేంద్రప్రసాద్‌ను మొట్టమొదటి భారత రాష్ట్రపతిగా ఎన్నుకుంది. మొత్తం మీద రాజ్యాంగ నిర్మాణ సభా రెండు సంవత్సరాలు, 11 నెలలు, 18 రోజులలో రాజ్యాంగ రచనను పూర్తి చేసింది.

**రాజ్యాంగం ఆమోదించడానికి సమావేశమైన రోజులు – 141**

రాజ్యాంగం రచనకు అయిన ఖర్చు - 64 లక్షలు.

**రాజ్యాంగ యొక్క అమలు :** రాజ్యాంగంలోని కొన్ని అంశాలు, రాజ్యాంగ రచన పూర్తి అయిన నాడే అనగా నవంబరు 26, 1949 నుండి అమలులోనికి వచ్చాయి. వీటిలో కొన్ని

(i) పౌరసత్వం (ii) ఎన్నికలు

(iii) ప్రమాణ స్వీకారాలు (iv) తాత్కాలిక పార్లమెంటు

(v) తాత్కాలిక పరివర్తన కాల అంశాలు

మిగిలిన అంశాలు (ఎక్కువుగా) 26 జనవరి, 1950 నాటి నుండి అమలులోనికి వచ్చాయి. ఈ రోజు రాజ్యాంగం అమలులోకి వచ్చిన తేదిగా పరిగణించడం జరిగింది. ఈ రోజున మనము గణతంత్ర్య దినోత్సవంగా జరుపుకోవడం జరుగుతుంది. (లాహోర్ సమావేశం, 1929, డిసెంబర్ 1 పూర్ణ స్వరాజ్‌లో భాగంగా).

**రాజ్యాంగ పరిషత్ – కమిటీలు**

రాజ్యాంగ రచనలో వివిధ రకాలైన పనులను నిర్వర్తించడానికి రాజ్యాంగ నిర్మాణ సభ అనేక కమిటీలను నియమించింది. ఇవి 2 రకాలుగా విభజించబడ్డాయి.

**(i) విధాన నిర్ణాయక కమిటి (Committees on Procedural Affairs)**

| కమిటి | చైర్మన్ |
|---|---|
| 1. విధాన నిబంధనలు (రూల్స్ మరియు ప్రొసీజర్) | డా॥ బాబూ రాజేంద్రప్రసాద్ |
| 2. కేంద్ర రాజ్యాంగ కమిటి | జవహార్‌లాల్ నెహ్రూ |
| 3. భారతదేశంలో రాష్ట్రాలకోసం సంప్రదింపులు జరిపే కమిటీ (స్టేట్స్ కమిటి) | జవహార్‌లాల్‌నెహ్రూ |
| 4. సలహా సంఘం | వల్లబాయ్‌పటేల్ |
| **దీని క్రింద నాలుగు ఉపకమిటీలు కలవు.** | |
| (i) ప్రాథమిక హక్కులు ఉపకమిటి | జె.బి. కృపాలానీ |
| (ii) అల్పసంఖ్యాకుల ఉపకమిటి | హెచ్.సి. ముఖర్జీ |
| (iii) ఈశాన్య రాష్ట్రాలు, గిరిజన ప్రాంతాలు మరియు అస్సాం ఉపకమిటి | గోపినాథ్ బోర్డోలాయ్ |
| (iv) అస్సాం ప్రాంతాన్ని మినహాయించి ఇతర ప్రాంతాల ఉపకమిటి | ఎ.వి. టక్కర్ |
| 5. రాష్ట్ర (ప్రొవెన్షియల్) రాజ్యాంగ విధానకమిటి | వల్లబాయ్‌పటేల్ |
| 6. రాజ్యాంగ ముసాయిదా కమిటి | డా॥ బి.ఆర్. అంబేద్కర్ |
| 7. ఆర్థిక అంశాలపై కమిటి నళినీ రంజాన్ | సర్కార్ (రాజ్యాంగ పరిషత్ సభ్యులు కారు) |
| 8. చీఫ్ కమిషనర్‌లు ప్రాంతాలపై కమిటి | పట్టాబి సీతారామయ్య |
| 9. జాతీయపతాక తాత్కాలిక కమిటి (అడహక్) | డా॥ రాజేంద్రప్రసాద్ |
| 10.సుప్రీంకోర్టు తాత్కాలిక కమిటి | వరదాచారి అయ్యర్ (రాజ్యాంగ పరిషత్ సభ్యులు కారు) |

Toppersnotes
Unleash the topper in you

| | |
|---|---|
| 11.రాజ్యాంగ పరిశీలన కమిటి | అల్లాడి కృష్ణస్వామి అయ్యర్, జవహర్‌లాల్ నెహ్రూ |
| 12.కమీషన్ ఆన్ లింగ్విస్టిక్ ప్రావెన్సన్స్ | ఎస్.కె. దార్ |
| 13.ఫైనాన్స్ మరియు స్టాఫ్ కమిటీ | బూ రాజేంద్రప్రసాద్ |

(ఈ కమిషన్‌ను 17 జూన్, 1948న రాజ్యాంగ పరిషత్ క్రింద ఏర్పాటు చేశారు)

వీటితో పాటు రాజ్యాంగ పరిషత్ విధులపై కమిటీకి జి.వి. మావలంకార్ అధ్యక్షత వహించారు.

పై అన్ని కమిటీలలో పెద్దది సలహాసంఘం. దీనిలో సభ్యుల సంఖ్య 54 (1+53).

**ముసాయిదా కమిటి :** రాజ్యాంగ నిర్మాణ సభలోని అత్యంత ప్రముఖమైనది రాజ్యాంగ ముసాయిదా కమిటి. ఇది 29 ఆగష్టు, 1947న ఏర్పడింది. నూతన రాజ్యాంగంను ఒక ముసాయిదా (డ్రాఫ్ట్)గా వ్రాసే ముఖ్యమైన పని దీనికి అప్పగించారు. ఈ కమిటీలో మొత్తం సభ్యుల సంఖ్య 7 (1+6).

| | |
|---|---|
| 1. డా॥. బి.ఆర్. అంబేద్కర్ | -చైర్మన్ |
| 2. ఎన్. గోపాలస్వామి అయ్యంగార్ | -మెంబర్ |
| 3. అల్లాడి కృష్ణస్వామి అయ్యంగార్ | -మెంబర్ |
| 4. డా॥ కె.ఎమ్ మున్షి | -మెంబర్ |
| 5. సయ్యద్ మహ్మద్ సాదుల్లా | -మెంబర్ |
| 6. ఎన్ మాధవరావు (బి.ఎల్. మిట్టల్ స్థానంలో వచ్చారు) | -మెంబర్ |
| 7. టి.బి. కృష్ణమాచారి (1948లో డి.పి కేతన్ మరణించడం వలన ఈ స్థానంలో వచ్చారు) | -మెంబర్ |

**రాజ్యాంగ నిర్మాణ సభపై విమర్శనాత్మక విశ్లేషణ :**

రాజ్యాంగ నిర్మాణ సభ ప్రాతినిధ్యం లేని సంస్థగాను, సార్వభౌమాధికారం లేని సంస్థగాను, కేవలం కాంగ్రెస్ ఆధిపత్యం వహించింది అని, కొంత కాలయాపన జరిగినది అని, దానిలో న్యాయవాదులు - రాజకీయ నాయకుల ప్రాబల్యం అధికంగా కలదని మరియు హిందువుల ఆధిపత్యం కలదని కొన్ని విమర్శలు కలవు.